ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 05.06.2024 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. లోక్ సభ ఎన్నికల ఫలితాలు వెలువడడంతో ఢిల్లీలో రాజకీయ పార్టీలు ప్రభుత్వ ఏర్పాటుకు ప్రయత్నాలు ముమ్మరం చేశాయి.
2. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు NDA కొత్త ఢిల్లీలో సమావేశమవుతుండగా, మరోపక్క ఇండి కూటమి కూడా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యతన సమావేశం కానుంది.
3. 2023-24 సీజన్లో దేశంలో మొత్తం ఆహారధాన్యాల ఉత్పత్తి మూడు వేల 288 లక్షల టన్నులకు పైగా ఉంటుందని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ తెలిపింది.
4. ఈరోజు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయి.

**GOVERNMENT FORMATION:**

లోక్ సభ ఎన్నికల ఫలితాలు వెలువడడంతో రాజకీయ పార్టీలు ప్రభుత్వ ఏర్పాటుకు ప్రయత్నాలు ముమ్మరం చేశాయి . 2024 లోక్సభ ఎన్నికల్లో బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి 292 స్థానాలను గెలుచుకుంది. మొత్తం 543 స్థానాల ఫలితాలు ప్రకటించగా బీజేపీ సొంతంగా 240 స్థానాల్లో గెలుపొందింది. తెలుగుదేశం పార్టీ 16 స్థానాలు, జనతాదళ్ యునైటెడ్ 12 స్థానాలు గెలుచుకున్నాయి. ఇండి కూటమి 233 స్థానాల్లో గెలుపొందింది. ఇతరులు 18 స్థానాలు కైవసం చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ 99 స్థానాల్లోనూ సమాజ్వాది పార్టీ 37, త్రుణమూల్ కాంగ్రెస్ 29, డిఎంకె 22 నియోజకవర్గాల్లో విజయం సాధించాయి. ఆంధ్రప్రదేశ్లోని అమరావతిలో తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎన్ చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు

తెలుగుదేశం పార్టీకి చారిత్రాత్మక విజయం ఇచ్చారని టిడిపి జనసేన బిజెపి కార్యకర్తలు సమిష్టిగా చేసిన కృషి వల్ల తాము ఎన్నికల్లో విజయం సాధించామని ఆయన అన్నారు. ఎన్డిఏ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సౌభాగ్యాన్ని తిరిగి తీసుకువస్తుందని ఆయన చెప్పారు. బీహార్ ముఖ్యమంత్రి జనతా దళ్ యునైటెడ్ అధ్యక్షుడు నితీష్ కుమార్ తన సహచరులతో కలిసి ఈ ఉదయం పాట్నా నుంచి న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఆయన NDA సమావేశంలో పాల్గొంటారు. మరోపక్క ఇండి కూటమి కూడా దేశ రాజధానిలో ఈ సాయంత్రం సమావేశం కానుంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నివాసంలో ఈ సమావేశం జరుగుతుంది . రాష్ట్రీయ జనతా దళ్ నాయకుడు తేజస్వి ప్రసాద్ యాదవ్ ఇండి కూటమి సమావేశంలో పాల్గొనేందుకు పట్నా నుంచి బయలుదేరి వెళ్లారు.

2024 లోక్ సభ ఎన్నికల్లో బిజెపి నేతృత్వంలోని NDAకి సాధారణ మెజారిటీ లభించింది. ఎన్నికల్లో విజయం సాధించిన ప్రముఖుల్లో వారణాసి నుంచి ప్రధానమంత్రి, బీజేపీ నేత నరేంద్ర మోదీ, గాంధీనగర్ నుంచి కేంద్ర మంత్రి అమిత్ షా , కోట నుంచి ఓం బిర్లా , బికనీర్ నుంచి అర్జున్ రామ్ మేఘ్వాల్ , జోధ్‌పూర్ నుంచి గజేంద్ర సింగ్ షెకావత్ , గుణ నుంచి జ్యోతిరాదిత్య సింధియా ఉన్నారు. కేంద్ర మంత్రులు అర్జున్ ముండా , స్మృతి ఇరానీ , బారాముల్లా నుండి నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు ఒమర్ అబ్దుల్లా అనంతనాగ్ స్థానం నుండి పిడిపి నాయకురాలు మెహబూబా ముఫ్తీ పరాజయం పాలయ్యారు. ఉత్తరప్రదేశ్‌లో మొత్తం 80 నియోజకవర్గాల ఫలితాలు వెలువడ్డాయి. సమాజ్‌వాదీ పార్టీ 37, బీజేపీ 33, కాంగ్రెస్ 6, రాష్ట్రీయ లోక్‌దళ్ 2 సీట్లు గెలుచుకున్నాయి. రాష్ట్రంలో బీఎస్పీ అభ్యర్థి ఎవరూ గెలవకపోవడం గమనార్హం.

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ రాయ్ బరేలీ స్థానం నుంచి బీజేపీ ప్రత్యర్థి దినేష్ ప్రతాప్ సింగ్‌పై 3 లక్షల 90 వేల ఓట్ల తేడాతో గెలిచారు. కన్నౌజ్‌లో సమాజ్‌వాదీ పార్టీకి చెందిన అఖిలేష్ యాదవ్ లక్షా 70 వేలకు పైగా ఓట్లతో విజయం సాధించారు. బిజెపి ఇతర ప్రముఖ విజేతలలో మీరట్ లో అరుణ్ గోవిల్, మధుర లో హేమ మాలిని, గోరఖ్పూర్ నుండి రవి కిషన్ ఉన్నారు.

బీహార్‌లో మొత్తం 40 లోక్‌సభ నియోజకవర్గాల ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. బీజేపీ, జనతాదళ్ (యునైటెడ్) చెరో 12 సీట్లు గెలుచుకున్నాయి. ఢిల్లీలో మొత్తం ఏడు స్థానాల్లో బీజేపీ విజయం సాధించింది. పంజాబ్‌లో మొత్తం 13 స్థానాల్లో. కాంగ్రెస్ 7, ఆమ్ ఆద్మీ పార్టీ 3, శిరోమణి అకాలీదళ్ 1, ఇండిపెండెంట్ 2 స్థానాల్లో విజయం సాధించారు. హర్యానాలో బీజేపీ, కాంగ్రెస్ చెరో ఐదు స్థానాలు గెలుచుకున్నాయి. జమ్మూకశ్మీర్‌లోని ఐదు స్థానాల్లో బీజేపీ, నేషనల్ కాన్ఫరెన్స్‌లు చెరో రెండు స్థానాల్లో గెలుపొందగా, స్వతంత్ర అభ్యర్థి ఒక స్థానంలో గెలుపొందారు. హిమాచల్ ప్రదేశ్‌లో మొత్తం నాలుగు లోక్‌సభ స్థానాలను బీజేపీ గెలుచుకుంది. గెలిచిన వారిలో కేంద్ర మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ నటి కంగనా రనౌత్ ఉన్నారు.

ఉత్తరాఖండ్‌లో మొత్తం ఐదు లోక్‌సభ స్థానాలను బీజేపీ గెలుచుకుంది. రాజస్థాన్‌లో మొత్తం 25 లోక్‌సభ స్థానాల ఫలితాలు వెలువడ్డాయి. బీజేపీ 14 సీట్లు గెలుచుకోగా, 8 సీట్లు కాంగ్రెస్‌కు లభించాయి. గుజరాత్‌లో మొత్తం 26 స్థానాలకు గాను 25 స్థానాలను బీజేపీ కైవసం చేసుకోగా.. ఒక్క సీటు కాంగ్రెస్‌కు దక్కింది. మహారాష్ట్రలోని 48 స్థానాలకు గాను 9 స్థానాల్లో బీజేపీ విజయం సాధించింది. కాంగ్రెస్ 13 సీట్లు, శివసేన (ఉద్ధవ్ వర్గం) 9, శివసేన (SHS) 7, NCP (పవార్) 8 స్థానాల్లో విజయం సాధించాయి. గోవాలో సౌత్ గోవా సీటును కాంగ్రెస్, నార్త్ గోవా సీటును బీజేపీ గెలుచుకుంది.

మధ్యప్రదేశ్‌లో బీజేపీ 29 సీట్లు గెలుచుకుంది. జార్ఖండ్‌లో 14 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. బీజేపీ ఎనిమిది, AJSU పార్టీ ఒకటి, జేఎంఎం మూడు, కాంగ్రెస్ రెండు స్థానాల్లో విజయం సాధించాయి. పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ 29 సీట్లు గెలుచుకుంది. అస్సాంలో బీజేపీ 9 సీట్లు సాధించింది. త్రిపురలో మొత్తం రెండు స్థానాల్లో బీజేపీ విజయం సాధించింది. అరుణాచల్ ప్రదేశ్‌లో, బిజెపి అభ్యర్థి కిరణ్ రిజిజు అరుణాచల్ పశ్చిమ నియోజకవర్గంలో గెలిచారు. మణిపూర్‌లో రెండు స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది.

ఆంధ్రప్రదేశ్‌లోని 25 లోక్‌సభ నియోజకవర్గాల్లో టీడీపీ 16 సీట్లు గెలుచుకుంది. బీజేపీ 3, వైఎస్సార్‌సీపీ నాలుగు స్థానాల్లో విజయం సాధించాయి. జనసేన పార్టీ రెండు స్థానాల్లో విజయం సాధించింది. తెలంగాణలోని 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో బీజేపీ , కాంగ్రెస్‌లు 8 సీట్లు సాధించగా, ఏఐఎంఐఎంకు ఒక సీటు ఉంది.

తమిళనాడులోని 39 లోక్‌సభ నియోజకవర్గాల్లో డీఎంకే 22 సీట్లు గెలుచుకుంది. కాంగ్రెస్ 9 స్థానాల్లో విజయం సాధించింది.

కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యుడిఎఫ్) 20 లోక్‌సభ స్థానాలకు గాను 18 స్థానాల్లో స్పష్టమైన ఆధిక్యంతో ఘన విజయం నమోదు చేసింది. ఒడిశాలో అధికార బీజేడీ అన్ని స్థానాల్లో ఓడిపోగా, బీజేపీ 20 సీట్లు సాధించింది. కాంగ్రెస్ ఒక్క సీటు మాత్రమే గెలుచుకోగలిగింది.
NSD

**NDA**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు NDA కొత్త ఢిల్లీలో సమావేశమవుతోంది. వరుసగా మూడోసారి NDA కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి సమాయత్తమవుతోంది. లోక్ సభ ఎన్నికల్లో తమ పార్టీ విజయం పట్ల కేంద్ర హోం మంత్రి అమిత్ షా తనకు శుభాకాంక్షలు తెలియచేశారని చెప్తూ, లోక్ జనశక్తి పార్టీ నాయకుడు చిరాగ్ పాశ్వాన్, తాను ఎన్డీఏ కూటమి సమావేశానికి హాజరవుతానని చెప్పారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు , జనశక్తి నాయకుడు పవన్ కళ్యాణ్ , తదితర కూటమి పార్టీల నాయకులు కూడా హాజరవుతారని తెలుస్తోంది. కేంద్ర కాబినెట్ సమావేశం కూడా ఈరోజు ఢిల్లీ లో సమావేశం కావచ్చు. ప్రధానమంత్రి ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.
NSD

**PM-GLOBAL LEADERS**

లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా మూడో విజయం సాధించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, ఆయన పార్టీకి ప్రపంచ నేతలు అభినందనలు తెలిపారు. ప్రధాన మంత్రి విజయం సాధించినందుకు ఇటలీ, మారిషస్, భూటాన్, నేపాల్, మాల్దీవులు, శ్రీలంక దేశాలకు చెందిన నేతలు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీలంక అధ్యక్షుడు రాణిల్ విక్రమ్‌సింఘే ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో, ప్రధానమంత్రికి భినందనలు తెలియజేస్తూ, భారతదేశంతో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని శ్రీలంక ఆకాంక్షతో ఉందని తెలియజేశారు. భారతదేశ ప్రజల ఉత్సాహభరితమైన భాగస్వామ్యంతో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య కసరత్తును విజయవంతంగా పూర్తి చేసినందుకు ఆయన అభినందనలు తెలిపారు. భూటాన్ ప్రధానమంత్రి షెరింగ్ టోబ్‌గే కూడా ఇరుదేశాల మధ్య సంబంధాలను మరింత మెరుగుపరిచేందుకు ప్రధానమంత్రి మోదీతో కలిసి పనిచేయాలని ఆకాంక్షి స్తున్నట్లు పేర్కొన్నా రు. ఇదిలా ఉండగా, ప్రధాన మంత్రి తనకు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రపంచ నాయకులందరికి కృతజ్ఞతలు తెలిపారు.

NSD

**ENVIRONMENT DAY**

ఈరోజు ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నారు. ముఖ్యమైన పర్యావరణ సమస్యల పైన అవగాహన పెంచి , కార్యాచరణ చేపట్టేలాగా ప్రోత్సహించేందుకు ఐక్యరాజ్య సమితి నేతృత్వంలో ప్రపంచ వ్యాప్తంగా ఈరోజు ఈ దినోత్సవం జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 1972లో మనిషి పర్యావరణంపై స్టాక్ హోమ్ సదస్సు అనంతరం ఐక్యరాజ్య సమితి సర్వ ప్రతినిధి సభ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ప్రకటించింది. 1973లో మొదటి పర్యావరణ దినోత్సవం జరుపుకున్న అనంతరం ప్రతి ఏడాది జూన్ 5వ తేదీన అంతర్జాతీయంగా పర్యావరణ అంశాలపై సహకారాన్ని పెంపొందించేందుకు ఈనాడు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఒక సందేశం ఇస్తూ... సుస్థిరత ఆధారంగా మెరుగైన ఒక హరిత ప్రపంచాన్ని నిర్మించేందుకు ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని పేర్కొన్నారు. ధరిత్రిని కాపాడుకోవడం మన ప్రాథమిక బాధ్యత అని ఈరోజు న మనం గుర్తు చేసుకోవాలని ,

వాతావరణంలో మార్పులు జీవితాలను, జీవనోపాధులను ప్రభావితం చేస్తున్నాయని అంటూ... రాష్ట్రపతి ముఖ్యంగా అణచివేతకు గురైన వర్గాలవారు ఇక్కట్ల పాలవుతున్నారని పేర్కొన్నారు. ఉప రాష్ట్రపతి ఒక సందేశం ఇస్తూ మానవాళికి ప్రకృతికి మధ్య సామరస్యం అనేది సుస్థిర జీవనానికి ప్రధాన ప్రాతిపదిక అని పేర్కొన్నారు. నాగరికత పరంగా మనకున్న విశ్వాసాలు , ప్రకృతికి అనుగుణంగా సామరస్య పూర్వకంగా జీవించేలాగా మనకి మార్గదర్శనం చేస్తుందని ఉప రాష్ట్రపతి చెప్పారు.

ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కొత్త ఢిల్లీ బుద్ధ జయంతి పార్కులో ఒక మొక్క నాటారు. దేశ వ్యాప్తంగా కోట్లాది మొక్కలు నాటేందుకు ప్రజా ఉద్యమంగా ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కేంద్ర పర్యావరణ మంత్రి భూపేంద్ర యాదవ్, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

NSD

**FOOD GRAIN PRODUCTION**

2023-24లో దేశంలో మొత్తం ఆహారధాన్యాల ఉత్పత్తి మూడు వేల 288 లక్షల టన్నులకు పైగా ఉంటుందని అంచనా. వ్యవసాయ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ప్రధాన వ్యవసాయ పంటల మూడవ ముందస్తు అంచనాల ప్రకారం , మొత్తం వరి ఉత్పత్తి వెయ్యి 367 లక్షల టన్నులుగా ఉంటుందని అంచనా. కాగా, గోధుమ ఉత్పత్తి వెయ్యి 129 లక్షల టన్నులుగా అంచనా వేశారు. ఇది గత సంవత్సరం గోధుమ ఉత్పత్తి కంటే 23 లక్షల టన్నులు ఎక్కువ. కంది ఉత్పత్తి సుమారు 34 లక్షల టన్నులుగా ఉంటుందని అంచనా. ఇది గత సంవత్సరం ఉత్పత్తి కంటే 0.73 లక్షల టన్నులు ఎక్కువ. విస్తీర్ణం , ఉత్పత్తి, దిగుబడికి సంబంధించిన ముందస్తు అంచనాలలో ఖరీఫ్, రబీ, వేసవి సీజన్‌లు ఉన్నాయని మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

**IMD**

రాబోయే 4-5 రోజుల పాటు దేశంలోని వాయువ్య ప్రాంతంలో ఉరుములు , మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ విభాగం ( IMD) అంచనా వేసింది. అదే సమయంలో వాయువ్య , తూర్పు భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో తక్కువ తీవ్రతతో వేడి గాలులు కొనసాగే అవకాశం ఉంది. జమ్మూ , కాశ్మీర్, లడాఖ్, గిల్గిట్, బాల్టిస్తాన్, ముజఫరాబాద్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, హర్యానా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లలో ఈనెల 8 వరకు ఉరుములు, మెరుపులు, గాలులతో పాటు 40 కిమీ వేగంతో కూడిన గాలులతో పాటు చెదురు మదురుగా తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని IMD తెలిపింది.

NSD

**T20 WORLD CUP:**

రోహిత్ శర్మ నేతృత్వంలోని భారత జట్టు ఈరోజు న్యూయార్క్ లోని నసావు కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరిగే ICC పురుషుల T20 ప్రపంచ కప్ పోటీలో ఐర్లాండ్తో ఆడుతుంది. భారత కాలమానం ప్రకారం ఈ రాత్రి 8 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది.

**NSD**

**NTA-NEET**

అండర్ గ్రాడ్యుయేట్ వైద్య కోర్సుల్లో ప్రవేశానికి సంబంధించిన జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష NEET-UG ఫలితాలను జాతీయ పరీక్షా సంస్థ NTA ప్రకటించింది. exams.nta.ac.in/NEET అనే వెబ్ సైటు లో ఈ పరీక్షా ఫలితాలను విద్యార్థులు చూసుకోవచ్చు. అండర్ గ్రాడ్యుయేట్ వైద్య కోర్సుల్లో ప్రవేశానికి పరీక్ష గత నెల 5 వ తేదీన నిర్వహించారు.

NSD

**FINAL RESULTS:**

The BJP led NDA has secured absolute majority in the 2024 Lok Sabha elections by winning 292 seats. Results of all 543 Lok Sabha seats have been declared. The BJP alone has won 240 seats. Telugu Desam has

secured 16 seats and JD(U) 12.

The I.N.D.I.A bloc has bagged 233 seats. Others have won 18 seats in the lower house of Parliament.

The Congress secured 99 seats. Samajwadi Party got 37 seats while Trinamool Congress 29. DMK managed to win 22 seats.

Prominent candidates who have won include Prime Minister and BJP leader Narendra Modi from Varanasi, Union Ministers Amit Shah from Gandhinagar, Arjun Ram Meghwal from Bikaner, Gajendra Singh Shekhawat from Jodhpur, Jyotiraditya M. Scindia from Guna and BJP leader Om Birla, Congress leader Rahul Gandhi from both Rae Bareli and Waynad, Samajwadi Party leader Dimple Yadav from Mainpuri seat and Shatrughan Sinha of TMC from Asansol.

Prominent Candidates who have lost include BJP leader and Union Minister Arjun Munda from Khunti and Smriti Irani from Amethi, National Conference leader Omar Abdullah from Baramullah and PDP leader Mehbooba Mufti from Anantnag seat.

Meanwhile, in **Odisha Assembly elections,** the BJP has secured majority by winning 78 seats out of 147 members house, while the Telugu Desam Party has secured absolute majority in the **Andhra Pradesh** Assembly elections by wining **135** seats out of 175 members house.

It is worth recalling that results of 25 Assembly bye-election have also been declared. Out of these, the BJP secured 11 seats; Congress seven; Samajwadi Party and Trinamool Congress two each; CPI(ML), JMM and BAP one seat each.

**PARAS FSP-I 05.06.2024**

**REV. NDA-INDIA MEET**

NDA is scheduled to meet in the capital today to chalk out future course of action to form the government under the leadership of Prime Minister Narendra Modi for the third consecutive term. Speaking to the media, Lok Janshakti Party leader Chirag Paswan said that Union Home Minister Amit Shah congratulated him for his party’s performance in the Lok Sabha elections and also mentioned about NDA meeting scheduled for today. Mr. Paswan said that he will take part in this meeting.

**Meanwhile, INDIA bloc meeting is also scheduled to be held in the national capital this evening. The meeting is expected to take place at Congress President Mallikarjun Kharge's residence.**

**<><>PALLAVI/0944 HRS**
**PARAS FSP-I 05.06.2024**

**PM-GLOBAL LEADERS**

Global leaders have extended their congratulations to Prime Minister Narendra Modi and his party for securing a third consecutive victory in the Lok Sabha elections. Leaders from Italy, Mauritius, Bhutan, Nepal, Maldives, and Sri Lanka congratulated the Prime Minister on his win. In a social media post, President of Sri Lanka, Ranil Wickremsinghe, while extending his felicitations to the PM, conveyed his determination to further strengthen the partnership with India. He acknowledged the successful completion of the world's largest democratic exercise with enthusiastic participation from the people of India. Prime Minister of Bhutan, Tshering Tobgay, also expressed anticipation in working closely with Prime Minister Modi to further enhance the relations between the two countries. Meanwhile, the Prime Minister thanked all the leaders for their wishes and looks forward to working together to further deepen their partnership.

**<><>PALLAVI/0714 HRS**

**PARAS FSP-I 05.06.2024**

**PREZ.-VP ENVIRONMENT DAY**

On World Environment day today, President Droupadi Murmu today asked people to make collective efforts for building a better and greener world based on sustainability. In a social media post, Ms Murmu said, on this World Environment Day let us remind ourselves that protecting Mother Earth is our fundamental responsibility. She said, we are trustees and not owners of natural resources. Ms Murmu added that climate change is affecting lives and livelihoods, particularly in vulnerable communities.

Vice President Jagdeep Dhankhar while extending greetings to the people on this day said, harmony between humanity and nature is the very foundation of sustainable living. He said, our civilisational ethos guides us in living a life of harmony with nature. He urged people to pledge to embrace the principles of sustainability and reaffirm their commitment to preserving Mother Earth.

**<><>PALLAVI/0955 HRS**

**PARAS FSP-I 05.06.2024**

**UPDATE PM-ENVIRONMENT DAY**

Prime Minister Narendra Modi today planted a sapling at the Buddha Jayanti Park in New Delhi under 'Ek Ped Maa Ke Naam' campaign organised on the occasion of World Environment Day. This campaign aims to be a one-of-its-kind mass movement to plant crores of trees across the country. Union Environment Minister Bhupender Yadav and Delhi Lieutenant Governor Vinai Kumar Saxena were also present with him.

**<><>PALLAVI/1109 HRS**

India Meteorological Department (IMD) has forecast rainfall accompanied thunderstorm, lightning and gusty winds over Northwestern part of the country for the next 4-5 days. The heat wave conditions with reduced intensity are likely to continue in isolated pockets over parts of Northwest and East India during the same period. The IMD said, in association with approaching western disturbance, isolated to scattered light rainfall accompanied by thunderstorm, lightning and winds gusting up to 40 kmph is very likely over Jammu, Kashmir, Ladakh, Gilgit, Baltistan, Muzaffarabad, Himachal Pradesh, Uttarakhand, Punjab, Haryana, Rajasthan and Uttar Pradesh till 8th of this month.

**PARAS FSP-I 05.06.2024**

**FOOD GRAIN PRODUCTION**

The total foodgrain production in the country is estimated at over three thousand 288 lakh tonnes in 2023-24. According to the third advance estimates of major agricultural crops released by Agriculture Ministry, the total Rice production is estimated at one thousand 367 lakh tonnes. The production of Wheat is estimated at over one thousand 129 lakh tonnes which is higher by over 23 lakh tonnes from previous year’s wheat production. The production of Tur is estimated at around 34 lakh tonnes, which is marginally higher by 0.73 Lakh tonnes from last year’s production. The Ministry said, this Advance Estimates of area, production and yield includes Kharif, Rabi and Summer season. This estimate has been primarily prepared on the basis of information received from State Agricultural Statistics Authorities.

<><>DIPENDRA/1121

**PARAS FSP-II 05.06.2024**

**CRICKET**

In Cricket, India will take on Ireland in their first group-stage match of the ICC Men's T20 World Cup at the Nassau County International Cricket Stadium in New York this evening. The match will start at 8 PM Indian

Time.  Team India is coming on the back of a 60-run win over Bangladesh in their only warm-up game at the same venue on Saturday. India have not won the T20 World Cup since the inaugural edition in 2007. India's second gourp-stage clash will be against Pakistan on 9th of this month, before facing co-hosts USA on 12th of June, also to be played in New York. The team will then travel to Florida for the final group match against Canada on 15th of this month. The Rohit Sharma led Indian side boast of a strong batting lineup.

<><><>SWATI/VS/0724

**GAURAV SSP-1 04.06.2024**

**NEET - RESULT**

The National Testing Agency has declared the result of the National Eligibility Cum Entrance Examination (NEET-UG). The students who appeared the exam can check their result at exams.nta.ac.in/NEET. The examination for undergraduate medical programmes was conducted on 5th of May last month.

**<><>DIPENDRA/1919 HRS**